క్లుప్తంగా

ప్రజాపాలన గ్రామసభ సందర్శన



పరిశీలిస్తున్న ఏసీపీ శ్రీనివాస్‌రావు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని విలేజీ అంతర్గాంలో గురువారం జరిగిన ప్రజాపాలన గ్రామసభను గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్‌రావు, రామగుండం సీఐ చంద్రశేఖర్‌గౌడ్, ఎస్సై బోగె సంతోష్‌కుమార్ తదితరులు సందర్శించారు. సదస్సు సరళి, తదితర అంశాలను పరిశీలించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులు

పాలకుర్తి: పాలకుర్తి మండలం జీడీనగర్ గ్రామ పంచాయతీ పరిధి యూనివర్సల్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ మహ్మద్ ఇస్మాయిల్ తెలిపారు. ఈనెల 22న సెంటనరీకాలనీలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థులు కె.రామ్‌చరణ్, విక్రమ్‌బాగ్ ప్రతిభ కనబరిచారు. ఈనెల 30, 31, జనవరి 1న నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను హెచ్‌ఎం అఫ్జల్, ఉపాధ్యాయులు అభినందించారు.

'కార్మికుల నమ్మకాన్ని వమ్ముచేయం'



మాట్లాడుతున్న సీతారామయ్య

గోదావరిఖని: సింగరేణి కార్మికుల నమ్మకాన్ని వమ్ముచేయబోమని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తామన్నారు. కార్మికుల పదోన్నతులు పారదర్శకంగా, పద్ధతిప్రకారం కొనసాగేలా చూస్తామన్నారు. ఎవరెన్ని మాటలు చెప్పిన కార్మికులు తమను ఆదరించడం సంతోషాన్నిచ్చిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చల ద్వారా సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వం మాట వినని పక్షంలో పోరాటాలకు వెనకడుగు వేసేది లేదన్నారు. సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, కె.స్వామి, ఆరెల్లి పోషం, రంగు శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, గంప గోవర్ధన్, కనకరాజు, శ్రీనివాస్, డి.సమ్మయ్య పాల్గొన్నారు.

ఏఐటీయూసీ నాయకుల సంబరాలు



సంబరాల్లో నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించడంతో గురువారం ఆర్జీ–2 ఏరియా ఏఐటీయూసీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆర్జీ–2 జీఎం కార్యాలయం నుంచి కాలనీ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఆర్జీ–2 బ్రాంచ్ కార్యదర్శి జిగురు రవీందర్, నాయకులు ప్రకాష్, అన్నారావు, రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను వినియోగించుకోవాలి

ఓదెల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి గొప్కి రాజేశం కోరారు. గురువారం ఓదెలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పాలకులం కాదు సేవకులం అనే నినాదంతో ఆరుగ్యారంటీ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. మాజీ ఎంపీటీసీ ఆవుల ముక్తేశ్వర్, రైతుసంఘం ప్రతినిధి మాధవరెడ్డి, నాయకులు వీరారెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ గురువారం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎన్‌ఎస్‌ఎస్ అధికారి జీడి కనుకయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్, అధ్యాపకులు గణికంటి శంకరయ్య, సతీశ్, స్వప్న, రాణి, రమాదేవి, శాహిన్, శారద, జగదీశ్వరి పాల్గొన్నారు.



కోల్‌సిటీ: గోదావరిఖనిలో దరఖాస్తులు సమర్పించడానికి బారులుదీరిన జనం

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

జిల్లాలోని పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గాల్లో ప్రజాపాలన దరఖాస్తులను గురువారం స్వీకరించారు. గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు దరఖాస్తులు స్వీకరించారు. ఎలాంటి గొడవలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. దరఖాస్తు చేసుకోవడానికి కౌంటర్ల దగ్గర భారీగా జనం బారులుదీరారు.

– సాక్షి నెట్‌వర్క్



జ్యోతినగర్: దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



మంథని: దరఖాస్తు స్వీకరిస్తున్న ఆర్డీవో



ముత్తారం: ఓడేడ్‌లో పోలీసుల బందోబస్తు



కాల్వశ్రీరాంపూర్: అంకంపల్లిలో..



యైటింక్లయిన్‌కాలనీ: దరఖాస్తుల స్వీకరణ



సుల్తానాబాద్‌లో..



ఓదెల: బాయమ్మపల్లెలో..



జూలపల్లి: నాగులపల్లెలో..

వార్డుసభల ఏర్పాట్లు పరిశీలన



సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ అరుణశ్రీ

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థలో గురువారం ప్రజాపాలన వార్డు సభల ఏర్పాట్లను అదనపు కలెక్టర్ అరుణశ్రీ పరిశీలించారు. 29వ డివిజన్ బాపూజీనగర్‌లో నిర్వహించిన సభలో ఏర్పాటు చేసిన కౌంటర్ల తీరుపై పలు సూచనలు చేశారు. కాగా సభలో ముందస్తు ఏర్పాట్ల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించిన తీరుపై 29వ డివిజన్ కార్పొరేటర్ మహంకాళి స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం 8గంటలకు నిర్వహించాల్సిన సభకు ముందుగానే ఏర్పాట్లు చేయాల్సిన అధికారులు, ఉదయం 9.45 గంటలైనా పూర్తి చేయలేదు. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సభకు పది నిమిషాల్లో రానున్నారని, కనీసం వేదికపై కుర్చీలను కూడా వేయలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్ ఆదేశాలతో అధికారులు, సిబ్బంది హుటాహుటినా ఏర్పాట్లు చేశారు. నగర మేయర్ బంగి అనిల్‌కుమార్, వార్డు సభల ప్రత్యేక అధికారులు శ్రీనివాసులు, మేరాజ్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

వారబందీ పద్ధతిలో సాగునీరు

రామగుండం: జనవరి ఒకటి నుంచి వారబందీ పద్ధతిలో ఎస్సారెస్పీ సాగునీటిని విడుదల చేస్తామని అధికార యంత్రాంగం ప్రకటించిన విషయం తెలిసిందే. ఎస్సారెస్పీ కాలువలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. ఈ విషయమై పలువురు రైతులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ విన్నవించారు. అంతర్గాం మండల కాంగ్రెస్ ముఖ్య ప్రతినిధులు, రైతులను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులను తీసుకెళ్లి చూపించాలని ఆదేశించారు. గురువారం ఇరిగేషన్ డీఈ, ఏఈలతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలువల దుస్థితి విషయాన్ని ఎమ్మెల్యేకు వివరించారు.

'అవినీతికి పాల్పడితే సహించేది లేదు'

పాలకుర్తి: కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాల అమలులో ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గురువారం మండలంలోని ఈసాలతక్కళ్లపల్లిలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొని దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో ఎవరైనా అవినీతికి పాల్పడితే తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సంబంధిత విషయమై బసంత్‌నగర్ ఎస్సై వెంకటేశ్‌కు ఆదేశాలు జారీ చేశారు. మండలవ్యాప్తంగా గురువారం నాలుగు గ్రామాల్లో మొత్తం 1696 దరఖాస్తులు వచ్చినట్లు మండల తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో లలిత వెల్లడించారు. కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి శివయ్య, ప్రజాపాలన సభను ప్రత్యేకాధికారి రవిశంకర్ పర్యవేక్షించారు. ఎంపీవో షబ్బీర్‌పాషా, అధికారులు పాల్గొన్నారు. దరఖాస్తు ఫాంలు సరిపోకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలి

పాలకుర్తి: కాంగ్రెస్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అందుకు అనుగుణంగా పనిచేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గురువారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలం ఈసాలతక్కళ్లపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరే విధంగా పార్టీ కార్యకర్తలు చొరవ తీసుకుని పనిచేయాలని కోరారు.

మంథని సింగిల్‌విండో చైర్మన్‌పై అవిశ్వాసం

మంథని: మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్‌పై డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం చేసి నోటీసును గురువారం జిల్లా సహకార అధికారి శ్రీమాలకు అందించారు. బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఎనిమిది మంది డైరెక్టర్లతో పాటు కాంగ్రెస్‌కు చెందిన డైరెక్టర్ నోటీసును అందించడంతో ఆసక్తి నెలకొంది. కాగా విండో చైర్మన్ శ్రీనివాస్ బీఆర్‌ఎస్ నుంచి ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు. నోటీస్ అందించినవారిలో రావికంటి సతీశ్‌కుమార్, సిరిమూర్తి ఓదెలు, లెక్కల కిషన్‌రెడ్డి, దాసరి లక్ష్మి, ఉడుత మాధవి పర్వతాల్, ఆకుల రాజబాపు, దేవళ్ల విజయ్‌కుమార్, బెల్లం కొండ ప్రకాష్‌రెడ్డి, మాచిడి రాజుగౌడ్ తదితరులు ఉన్నారు.



అవిశ్వాస నోటీసు అందిస్తున్న డైరెక్టర్లు

కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలి

సుల్తానాబాద్: కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి ప్రమోద్‌కుమార్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా హెల్త్ క్యాంపును సందర్శించి మాట్లాడారు. సభలు, సమావేశాలతో పాటు గుంపుగా ఉండే ప్రాంతాల్లో తప్పనిసరిగా మాస్కులు ధరించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. స్పెషల్ ఆఫీసర్ భాస్కర్‌నాయక్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, రాజేశం ఉన్నారు.



హెల్త్‌క్యాంపులో డీఎంహెచ్‌వో, తదితరులు

మాటకు కట్టుబడి పథకాల అమలు



దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లిరూరల్/సుల్తానాబాద్‌రూరల్: అన్నివర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం హన్మంతునిపేట, సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామాల్లో గురువారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్‌తో కలిసి అర్జీలు స్వీకరించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు పంపిన సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. ప్రజలవద్దకే పాలనను అందించేలా కార్యక్రమాల రూపకల్పన జరుగుతోందన్నారు. గ్రామసభల్లో దరఖాస్తులు ఇవ్వకుంటే జనవరి 6 వరకు ఆయా పంచాయతీల కార్యదర్శులకు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం అమలు చేయబోయే పథకాలపై సోషల్‌మీడియాలో కొందరు దళారులు చెప్పే మాటలను నమ్మి ఆగంకావొద్దన్నారు. అర్హులందరికీ న్యాయం జరుగుతుందన్నారు. జిల్లా సహకారశాఖ అధికారి శ్రీమాల, ఏడీ రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీలు రామ్మూర్తి, స్వరూప, ఎంపీడీవో రాజు, ఎంపీవో సుదర్శన్, సర్పంచ్ తీగల సదయ్య తదితరులున్నారు.

షటిల్ టోర్నమెంట్ ప్రారంభం

ఓదెల: మండల కేంద్రంలో సిద్ధివినాయక యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఓదెల, కాల్వశ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలాల స్థాయి షటిల్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు గురువారం రాత్రి ప్రారంభించారు. ఎంపీటీసీ బోడకుంట లక్ష్మిచిన్నస్వామి, మాజీ ఉపసర్పంచ్ తీర్థాల వీరన్న, నాయకులు మినపాల ప్రకాశ్‌రావు, దన్నాయక్ దామోదర్‌రావు పాల్గొన్నారు.

ప్రజలు వినియోగించుకోవాలి

రామగిరి: ప్రజా సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో హనుమా నాయక్ అన్నారు. గురువారం మండలంలోని బుధవారంపేటలో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. సర్పంచ్ దేవునూరి రజిత, ఎంపీపీ ఆరెల్లి దేవక్క, మండల ప్రత్యేకాధికారి సాయినాథ్, తహసీల్దారు రాంచందర్‌రావు, ఎంపీడీవో రమేశ్, ఎంపీవో భాస్కర్, ఉపసర్పంచ్ నరేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరించి అర్హులను గుర్తించాలి

ధర్మారం: ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలపై అధికారులు నిర్లక్ష్యం చేయరాదని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి అర్హులను గుర్తించాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సూచించారు. ధర్మారం మండల కేంద్రంలోని రైతుభవన్ వద్ద అధికారులు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అమలు చేస్తున్న పథకాలపై వివరిస్తూ దరఖాస్తు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్యారంటీ పథకాల అమలులో రాజకీయాలకు అతీతంగా అర్హులను గుర్తించి పేదలకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. మండల ప్రత్యేకాధికారి శ్రీధర్, ఎంపీడీవో జయశీల, తహసీల్దార్ రజిత, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో 2789 దరఖాస్తులు

ధర్మారం మండలంలోని ఆరు గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో 2789 దరఖాస్తులు వచ్చినట్లు మండల అభివృద్ధి అధికారి జయశీల తెలిపారు.

గ్రామసభల సందర్శన

ధర్మారం మండలంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలను డీఆర్‌డీవో పీడీ మండల ప్రత్యేకాధికారి శ్రీధర్ సందర్శించి సిబ్బందికి తగు సూచనలు చేశారు.



దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



గోదావరిఖని: జెండా ఎగురవేస్తున్న రాజ్‌ఠాకూర్

గోదావరిఖని/రామగిరి/కమాన్‌పూర్/పెద్దపల్లిరూరల్/సుల్తానాబాద్/జూలపల్లి/కాల్వశ్రీరాంపూర్/ఓదెల/యైటింక్లయిన్‌కాలనీ/ధర్మారం: జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ప్రజాప్రతినిధులు, నాయకులు పార్టీ జెండా ఆవిష్కరించారు. పలువురు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనిచేస్తుందని తెలిపారు. అర్హులందరికీ గ్యారంటీ పథకాలు వర్తిస్తాయన్నారు.



పెద్దపల్లిరూరల్: హన్మంతునిపేటలో..



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో కేక్ కట్ కటింగ్

కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ పూర్తి చేయాలి

గోదావరిఖని: గత ప్రభుత్వ హయాంలో 2022లో వెలువడిన కానిస్టేబుల్ నోటిఫికేషన్ నియామకాలకు ఎంపికైన అభ్యర్థులకు వెంటనే మెడికల్ టెస్టులు నిర్వహించి, ట్రెయినింగ్ ప్రక్రియ చేపట్టాలని కానిస్టేబుల్ అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక సింగరేణి జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో పలు సర్వీసులకు సంబంధించిన 750 మంది ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. నియామకాలకు సంబంధించి తలెత్తిన కొన్ని న్యాయవివాదాలపై ప్రస్తుత ప్రభుత్వం చర్యలు చేపట్టి సమస్యను త్వరగా పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో రఘు, వినోద్, వివేక్, అజయ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న అభ్యర్థులు

సంక్షిప్త వార్తలు

★ నేడు సమ్మక్క జాతర బహిరంగ వేలం

గోదావరిఖని: రామగుండం మండలం జనగాం శివారు, గోదావరిఖని గోదావరినది సమీపంలోని సమ్మక్క– సారలమ్మ జాతరను ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు నిర్వహించనున్నారు. ఏర్పాట్లలో భాగంగా దుకాణ సముదాయాలు తదితర వాటికి ఈనెల 29న గోదావరిఖని సారలమ్మ ఆలయం బీగెస్ట్‌హౌస్ సమీపంలో టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహక అధికారి కాంతారెడ్డి, కమిటీ చైర్మన్ పి.శ్రీనివాసరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

★ క్యాడర్‌ను కాపాడుకుంటాం

గోదావరిఖని: తాము ఓడిపోయినా వెన్నంటి ఉన్న క్యాడర్‌ను కంటికి రెప్పలా కాపాడుకుంటామని సీఐటీయూ అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. సమావేశంలో మెండె శ్రీనివాస్, సారయ్య, రాజమౌళి, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

★ ప్రశాంతంగా ఎన్నికలు

గోదావరిఖని: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యాయని ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం జీఎం కార్యాలయంలోని మీటింగ్‌హాల్‌లో మాట్లాడారు. ఎన్నికలకు సహకరించిన ఉద్యోగులు, అధికారులు, పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలక్షన్ ఏర్పాట్లు, సౌకర్యాలు, భద్రత, నిర్వహణలో బాధ్యత వహించిన అధికారుల తీరు భేష్ అన్నారు. సమావేశంలో అధికారులు రామ్మూర్తి, శ్రీనివాస్, ఆంజనేయులు, ధనలక్ష్మీబాయి, డాక్టర్ కిరణ్‌రాజ్ కుమార్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

★ మహిళలు ఆత్మస్థైర్యం పెంచుకోవాలి

పెద్దపల్లిరూరల్: మహిళలు ఆత్మస్థైర్యం పెంచుకోవాలని జెండర్ స్పెషలిస్టు సుచరిత, సఖి కోఆర్డినేటర్ స్వప్న అన్నారు. పెద్దపల్లిలోని మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో గురువారం అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ సుజాత, పుష్పలత, వనజ, ఫరీనా పాల్గొన్నారు.

★ సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

రామగిరి: మండలంలోని కల్వచర్లలో గురువారం రైతులకు సేంద్రియ వ్యవసాయంపై కృషివిజ్ఞాన కేంద్రం ఆధర్యంలో మల్లారెడ్డి యూనివర్సిటీకి చెందిన బీఎస్సీ వ్యవసాయ విద్యార్థులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

★ ఎర్రజెండాను ఆదరించడం శుభపరిణామం

సుల్తానాబాద్: సింగరేణి ఎన్నికల్లో కార్మికులు ఎర్రజెండాను ఆదరించడం శుభ పరిణామమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. యువతకు ఉపాధి కోసం కొత్త బావులు అన్వేషణ, పథకాలను కార్మికులకు అందించేందుకు సంఘం తోడ్పడుతుందన్నారు.

★ రేపు జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ మైదానంలో ఈనెల 30న (శనివారం) జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధానకార్యదర్శి తోట శంకర్, కోశాధికారి వైద కిష్టయ్య తెలిపారు. శనివారం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి ఎంపిక పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. వివరాలకు 99498 42453, 92480 46244 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

★ జిల్లా సర్వసభ్య సమావేశం వాయిదా

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం మిలీనియం హాల్‌లో శుక్రవారం నిర్వహించే జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా పడినట్లు జెడ్పీ సీఈవో శ్రీనివాస్ గురువారం తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రజాపాలన కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నందున సమావేశం వాయిదా వేసినట్లు, తదుపరి తేదీ తెలియజేస్తామని ఆయన పేర్కొన్నారు.

★ పత్తి క్వింటాల్ ధర రూ.6,661

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మార్కెట్‌యార్డులో గురువారం పత్తి క్వింటాల్‌కు గరిష్ఠ ధర రూ.6,661, కనిష్ఠ ధర రూ.5,888, సగటు ధర రూ.6,555 నమోదైంది.

★ జనవరి 31 వరకు బ్రిడ్జ్ కోర్సులో చేయాలి

పెద్దపల్లిరూరల్: పాలిటెక్నిక్ సెకండియర్‌లో చేరేందుకు ఆసక్తి, అర్హత గల విద్యార్థులు జనవరి 31 వరకు బ్రిడ్జ్ కోర్సులో చేరాలని ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ నర్సింహాచారి తెలిపారు. ఐటీఐలో ఉత్తీర్ణులైన విద్యార్థులు నేరుగా పాలిటెక్నిక్ సెకండియర్ బ్రిడ్జి కోర్సులో ప్రవేశం పొందవచ్చన్నారు.

★ డీ–86 కెనాల్‌కు బుంగ

ఎలిగేడు: మండలంలోని లాలపల్లి శివారులోని డి–86 ప్రధాన కాలువకు పెద్దబుంగ ఏర్పడి ప్రమాదకరంగా మారింది. గమనించిన లాలపల్లి రైతులు సంబంధిత ఎస్సారెస్పీ అధికారులకు సమాచారం అందించారు. ఎస్సారెస్పీ డీఈ సిరాజోద్దీన్, ఏఈలు శ్రీనివాస్ అయూబ్‌అలీలు బుంగపడిన డి–86కెనాల్‌ను పరిశీలించారు. కెనాల్ పరిసర ప్రాంత రైతులతో మాట్లాడారు. బుంగపడిన కెనాల్‌కు మరమ్మతు చేయించేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఎస్సారెస్పీ వర్క్ ఇన్‌స్పెక్టర్ పర్శరాములు, లష్కర్ అబ్రోస్, రైతులు తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, తిరుపతి, జైపాల్‌రెడ్డి, రమేశ్ ఉన్నారు.

ఐఎన్‌టీయూసీ శ్రేణుల సంబరాలు

రామగిరి: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఆర్జీ–3 డివిజన్‌లో కాంగ్రెస్ అనుబంధ సంఘం ఐఎన్‌టీయూసీ విజయం సాధించడంతో గురువారం ఆ యూనియన్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా పేల్చి సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఓసీపీ–01, 2లలో డివిజన్ అధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి, జీఎం కార్యాలయంలో బెల్లం శ్రీను ఆధ్వర్యంలో ఆయా గనులలో ర్యాలీ నిర్వహించారు. ఊయ్యాల కుమార్‌స్వామి, తోట్ల రవి, ఉష, మల్లిక, లావణ్య, జ్యోతి, అమీనా, మద్రి ఓదెలు, బత్తుల రమేశ్, తాళ్లపల్లి నారాయణగౌడ్, మడ్డి రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



స్వీట్లు పంపిణీ చేస్తున్న ఉద్యోగులు